వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## వెల్లాల బ్రంహోత్సవాలు ప్రారంభం
### వైభవంగా ధ్వజారోహణం



రాజుపాళెం,మే19,ప్రభాతవార్త.
మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో ఆదివారం స్వామివారి ధ్వజారోహణ కార్యక్రమంతో వైభవంగా బ్రంహోత్స వాలు ప్రారంభమైనవి.పుణ్యక్షేత్రంలోని మూలవిరాట్ శ్రీచెన్నకేశవస్వామి,శ్రీసంజీవరాయ స్వామి,శ్రీభీమలింగేశ్వరరస్వామి ఆలయాలలో ఉత్స వాంగస్తపన, అంకుర్పాణ తో ప్రత్యేక పూజలు కలశస్థాపన,హోమం వేదపండితుల మంత్రోక్షరణలతో సాయంత్రం ధ్వజారోహణ కార్యక్రమం ఆలయ కమిటి చేర్మేన్ బి.జగధీశ్వరరెడ్డి,ఇ.ఓ నరసయ్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ధ్వజారోహణ తో స్వామివారి బ్రంహోత్స వాలు ప్రారంభం అయినవి.భక్తులు పెద్దసంఖ్యలో పాల్గోని పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు ఆలయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు



లక్కిరెడ్డిపల్లె,మే 19,ప్రభాతవార్త:
మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు.జాతరను మురిపించే లా భక్తులు గంగమ్మ జాతరకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌంటింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి
### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మే 19:-
సాధారణ ఎన్నికలు - 2024 లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు తో కలిసి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్ల గురించి అధికారులకు సూచన సలహాలు, ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని, ఇందుకోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో బ్యారికేడింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో బందోబస్తుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు.. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా.. కౌంటింగ్ కేంద్ర పరిసరాల్లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ సరళి సజావుగా జరిగేందుకు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్నికల నిర్వహణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా ప్రసాద వినియోగంతో
## ముగిసిన గురుపూజ మహోత్సవాలు





బ్రహ్మంగారిమఠం, మే 19 (ప్రభాతవార్త)
:జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన గురుపూజ మహోత్స వాలు ఆరు రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ఆదివారం మహా ప్రసాద వినియోగంతో ఆరాదన గురుపూజ మహోత్స వాలు ముగిసాయని పిట్‌పర్స న్ శంకర్‌బాలాజీ తెలిపారు.పూర్వపుమఠాధిపతి కుమారులు పెద్ద కుమారుడు వెంకటాద్రిస్వామి, దత్తాత్రేయ స్వామి వారి సోదరులు మహా ప్రసాదానికి పూజలు చేసిన అనంతరంభక్తులకు పంపిణీ చేశారు.తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డుకు ఎంత ప్రాధాన్యత ఉందో బ్రహ్మంగారి ఆరాదన గురుపూజ మహోత్స వాల మహా ప్రసాదానికి అంత ప్రాముఖ్యత ఉందనిభక్తులు వేచి మహాప్రసాదాన్ని క్యూలో నిలబడి అందుకున్నారు. ఈ మహా ప్రసాదాన్ని పంట పొలాలలో ఎవరికైనా ఆరోగ్యం బాగలేని వారికి తినిపిస్తేబాగవుతుందని భక్తులు ఎక్కువగా నమ్ముతారు. రాత్రికి గోవిందమాంబ సమేత బ్రహ్మంగారు పురవీధుల గుండా తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చారని పిట్‌పర్స న్ శంకర్‌బాలాజీ తెలిపారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించిన పోలీసులకు కృతజ్ఞతలు
### మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి



## అగస్త్యేశ్వర ఆలయంలో రావణబ్రహ్మ వాహణం పై స్వామి ఊరేగింపు



## మధుర ఫలం...విష తుల్యం..!



- మార్కెట్‌కు భారీగా చేరుతున్న మామిడి దిగుమతి
- పండ్లుగా మాగించేందుకు రసాయనాలు వాడుతున్న వైనం
- రహస్య గోదాముల్లో గుట్టుచప్పుడు కాకుండా నిల్వలు
- చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

మదనపల్లె, మే 19 ప్రభాతవార్త :
పండ్లలో రాజు మామిడి అయినా...మారె ్కట్‌లో మామిడి పండ్లు పసుపు రంగులో నిగనిగలాడుతుంటాయి. తొందరపడి కొనుగోలు చేయేద్దు, అవి కార్బోట్ రసాయనాలతో పండించినవా, లేక సహజసిద్ధంగా పండినవా పరిశీలించిన తరువాత కొనుగోలు చేయాలి. ఆరోగ ్యకరమైన పండ్లను కొందరు వ్యాపారులు లాభాపేక్షతో విషతుల్యం చేస్తున్నారు. రసాయనాలు కార్బేట్ వంటివి ఉపయోగించి కృత్తిమంగా పండన్లు మగ్గిస్తున్నారు. ఇవి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వైద్యులు, శాస్త్రవేత్తలు హెచ్చరించడంతో ప్రభుత్వ ఈ విధానాన్ని నషేదించింది. వ్యాపారులు రసాయనాలతో పండ్లను మగ్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అయినా వారిలో మార్పు కనిపించడం లేదు. మదనపల్లె పట్టణంలో బెంగుళూరు బస్టాండు, ఎంఎస్ఆర్ సర్కిల్, చిత్తూరు బస్టాండు, ఆర్టీసి బస్టాండు, ఎస్టేట్ వంటి ప్రాంతాల్లోని కొందరు వ్యాపారులు నిషేదిత రసాయనాలతో పండ్లను మగ్గిస్తున్నారు. మామిడి పండ్లనే కాకుడా అరటి, దానిమ్మ, బొప్పాయి వంటి పండ్లను సహజసిద్ధంగా మగ్గిస్తేనే రుచితో పాటు, శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు అందిస్తాయి. కృతిమంగా మగ్గిస్తే వాటితోపాటు అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉంది. వేసవిలో పండ్ల మార్కెట్‌కు టన్నుల కొద్దీ మామిడి దిగుమతి ఉంటుంది. సీజన్ కేవలం రెండు లేక మూడు నెలలు మాత్రం ఉండడంతో వాటిని సహజ పద్దితిలో మగ్గించడానికి సమయం పడుతుందని వ్యాపారులు కార్బేట్ ఫొడర్‌ను వినియోగిస్తున్నారు.

## పెంచలకోనలో వైభవంగా ప్రారంభమైన నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు
### అత్తారింటి నుంచి కోనకు పెంచలస్వామి
### గిరిజనవాడలో అంబరాన్నంటిన సంబరాలు



రాజంపేట అర్బన్, మే19 ప్రభాతవార్త
పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.రాపూరు మండలంలోని గోనుపల్లి, గోనుపల్లి గిరిజన వాడలు గోవింద, పెంచల నామస్మరణలతో మారుమోగాయి. తప్పెట్లు,తాళాలు, బాజాభజంత్రీల నడుమ ఉభయ దేవేరులతో కలిసి పెంచల నృసింహుడు బ్రహ్మోత్సవాలు చేసుకునేందుకు అత్తారింటి నుంచి కోనకు పయనమయ్యారు.మొదట గోనుపల్లి గ్రామంలోని పెంచల ఆలయం నుంచి పల్లకిలో చెంచులక్ష్మి అమ్మవారి ఇంటికి (గిరిజనవాడ)కు చేరుకున్నారు. కొత్త అల్లుడి రాకతో గిరిజనవాడలో సంబరాలు అంబరాన్నంటాయి. ఇంటికి వచ్చిన అల్లుడికి గిరిజనులు తమ ఆచారం ప్రకారం పుట్టతేనె, ఇంజేటి గడ్డలు, నారె మొలతాడును సారెగా ఇచ్చారు.వాడలోని ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పందిళ్లు, ముగ్గులు వేసి వధూవరులకు ఘన స్వాగతం పలికారు. అత్తారింటికి చేరుకున్న నవవరుడిని (శ్రీవారిని) చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు గిరిజనవాడకు చేరుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ముత్తై దువులు వదూవరులను గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో దేవేరులతో కలిసి కొలువుదీరిన స్వామివారు గ్రామ శివారులోని గొల్లబోయి ఆలయానికి చేరుకుని తొలిదర్శనం గొల్లబోయికి ఇచ్చారు. ఆనంతరం బోయలు పల్లకి మోసుకుంటూ ఆరు కిలోమీటర్లు కాలినడకన కోనకు పయనమయ్యారు. చల్లని వాతావరణంలో కొద్ది దూరం, ట్యాంకర్లతో పట్టిన నీటితో చల్లబడ్డ రోడ్డుపై మిగిలిన దూరం వందలాది మంది భక్తులతో శ్రీవారు కోనకు చేరారు. ఆలయ ఈవో విజయ సాగర్ పెంచలయ్యస్వామి,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.





### ఈనెల 21న ముర్రేవాండ్లపల్లెలో

# అంకాళమ్మ జాతర ప్రారంభం



కలికిరి, మే 19, ప్రభాతవార్త:
మండలంలోని ముర్రెడాండ్లపల్లె గ్రామంలో ఈనెల 21న మంగళవారం గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ అమ్మవారి జాతర జరుగుతుందని ఆలయ ధర్మకర్త సంకు రవికుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం అంకాళమ్మ అమ్మవారి ఊరేగింపు, 22న అమ్మవారికి అభిషేకం, మధ్యాహ్నం 2 గంటలకు అన్నదానం, రాత్రి 9 గంటలకు అమ్మవారి ఊరేగింపు 23న గురువారం అమ్మవారికి గిరికలు సమర్పించి తరువాత నిమజ్జన కార్యక్రమాలు జరిగి జాతర ముగుస్తుందని ఆలయ ధర్మకర్త తెలిపారు. ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఈ నెల 21న సర్వసభ్య సమావేశం

కలికిరి, మే 19, ప్రభాతవార్త: కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 21న మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో సి.రామకృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## కథల వల్ల సరైన మార్గంలో జీవిత ప్రయాణం

కడప కార్పొరేషన్, మే 19, ప్రభాతవార్త:
విద్యార్థులకు ఆనవాయితీ ప్రకారం ప్రతి ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్‌ను ఈ ఏడాది కూడా నిర్వహించినట్లు కడప జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ ఎస్.అమీరుద్దీన్ తెలిపారు. వేసవి వినోద కార్యక్రమాన్ని చేపట్టినట్లుచెప్పారు. ఆటలు, పాటలు, కథల ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనం గురించి విద్యార్థులతో చర్చించారు. అదే విధంగా పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. సెల్‌ఫోన్ అతిగా వాడడం వలన జరిగే అనర్థాలను గురించి విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. మైదానంలో ఆడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి చర్చించడం జరిగిందన్నారు. కొంత మంది విద్యార్థులు కథలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ అవమీరుద్దీన్, లైబ్రేరియన్ బాబ్జీ, సుబ్రమణ్యం, సిబ్బంది సుబ్బమ్మ, రమణ పాల్గొన్నారు.

## జనసంద్రంగా మారిన కడప శిల్పారామం




కడప కార్పొరేషన్, మే 19, ప్రభాతవార్త: అధిక సంఖ్యలో కడప నగర వాసులు వేసవి సెలవులు, పైగా ఆదివారం కావడంతో అధిక సంఖ్యలో శిల్పారామం చేరడంతో జనసంద్రంగా మారింది. ఆర్‌కే డ్యాన్స్ అకాడమీకి చెందిన చిన్నారులు తమ ప్రతిభతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఆదివారం కడప శిల్పారామం కళావేదికపై ఆట విడుపులో భాగంగా వీసా మూవీ ఆధ్వర్యంలో కడపకుచెందిన ఆర్‌కే డ్యాన్స్ అకాడమీ బృందం శాస్త్రీయ, సినీ నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలనాధికారి మునిరాజు పర్యవేక్షించారు.

## పుత్తా చైతన్యరెడ్డి గెలవాలని పూజలు



కమలాపురం, మే 19, ప్రభాతవార్త: పుత్తా చైతన్యరెడ్డి ఇంటి దేవుడైన పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామి వారిని జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాషా సందర్శించి దేవాలయంలో పుత్తా చైతన్యరెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. చైతన్యరెడ్డికి ప్రజా బలంతో పాటు దైవ బలం కకూడా కలిసిందని వచ్చే ఫలితాలలో ఆయన విజయం ఖాయమన్నారు. ఆయన వెంట కామిశెట్టి రమణ, మాలేపాటి మల్లికార్జునశెట్టి, పల్లె రామసుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి, శంకర్‌లు పాల్గొన్నారు.

## మల్లయ్య కొండను సందర్శించిన ఎమ్మెల్యే



తంబళ్లపల్లె, మే 19, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన మహా శివుని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఉదయం అనుచరులతో శివాలయం చేరుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంబళ్లపల్లె నియోజకవర్గంలో పుష్కలంగా వర్షాలు కురిసి పాడి పంటలతో గ్రామ సీమలు కళకళలాడాలని ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామిలు ఎమ్మెల్యే పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గౌరమ్మ గుడి, స్వామి వారి పుష్కరిణి, వీరన్న గెవి, ఎలకతీర్థం, భగీరథి ప్రాంతాలను సందర్శించారు. ఆయన వెంట వైకాపా నాయకులు చెరుకు అమర్‌నాథ్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయండి

తంబళ్లపల్లె, మే 19, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండలంలో వారం రోజులు క్రితమే భారీ వర్షాలు కురవడంతో రైతులు ఖరీఫ్ వేరుశనగ పంట సాగుకు సమయాత్తం అవుతున్నారు. జిల్లా వ్యవసాయాధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి మండలంలో రైతులకు వేరుశనగ, కందిది, జొన్న విత్తనాలతో పాటు జీలుగ, పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేయాలని కోరుతున్నారు. మండలంలోని పలు పంచాయతీల రైతులు ఖరీఫ్, వేరుశనగ సాగు కోసం దుక్కిలు దున్నడంలో నిమగ్నమయ్యారు. వ్యవసాయాధికారులు ముందస్తుగా వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తే విత్తనాలు సిద్ధం చేసుకోవడానికి సులువు అవుతుందని కోరుతున్నారు.

## వైభవంగా ముత్యాలమ్మ జాతర

తంబళ్లపల్లె, మే 19, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె సమీపంలో వెలసిన స్థానిక ప్రజల ఆరాధ్య దైవం ఇలవేల్పు ముత్యాలమ్మ జాతర ఆదివారం రాత్రి స్థానిక ప్రజలు వైభవంగా నిర్వహించుకున్నారు. అమ్మవారికి ఉదయం ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పించి అనంతరం పంచాయతీలోని గ్రామాల్లో అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారి ఊరేగింపులోమహిళల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



## సెక్షన్ 144 అతిక్రమిస్తే తాటతీస్తాం.. - సీఐ నాగరాజు



పెండ్లిమర్రి, మే 19, ప్రభాతవార్త: వచ్చే నెల 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలు లేదని, ఇరు పార్టీల వారు విద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడానికి ప్రయత్నిస్తే తాట తీస్తామని జూన్ 6 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పెండ్లిమర్రి సీఐ నాగరాజు, ఎస్సై హరిప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. కౌంటింగ్ సమయంలో గుంపులు గుంపులుగా ఉండకూడదని అల్లర్లు, గలాటాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గ్రామ బహిష్కరణ చేయడానికి వెనకాడేది లేదన్నారు.

## నీలం సంజీవరెడ్డి సేవలు మరువలేనిది



కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త:
అనంతపురం జిల్లాలో మే 19వ జన్మించిన నీలం సంజీవరెడ్డి ఇందిరా గాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో సంజీవరెడ్డి భారతదేశం ఆరో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారని కడప నగర బుక్స్ స్టేషనరీ కార్యదర్శి శివకుమార్ ప్రముఖ రైతు నాయకుడు ఎం.మల్లారెడ్డి అన్నారు. ఆర్కే సేవా సమితి ఆధ్వర్యంలో జి.రామారావు వీధిలో ఉన్న కడప నగర బుక్స్ స్టేషనరీ కార్యాలయం నందు నీలం సంజీవరెడ్డి 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 1956న ఏపీకి సీఎంగా ప్రజలకు సేవలు అందించారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నగర బుక్స్ స్టేషనరీ సంఘం కార్యదర్శి శ్రీలత శివకుమార్, ఆర్కే సేవా సమితి అధినేత అబ్దుల్, రాయల్ కరీముల్లా ప్రసాద్, శివయ్య, సుబ్బరాయుడు, ఖాజా, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కంటి క్యాన్సర్‌పై అప్రమత్తత అవసరంచీ

### - ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అవగాహన కార్యక్రమాలు

కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త: రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్ పట్ల పిల్లల తల్లిదండ్రులునిరంతరం అప్రమత్తంగా ఉండాలని కడప ఎల్వీపీఈఐ రాజశేఖర్‌రెడ్డి ప్రాంగణంలో కంటి క్యాన్సర్ నిపుణులు, ప్రాంగణ అధిపతి డా.కావ్య, ఎం.బెజ్జంకి సూచించారు. ప్రపంచ రెటినో బ్లాస్టోమా కంటి క్యాన్సర్ అవగాహన వారోత్సవం సందర్భంగా శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్‌కు సంబంధించి అవగాహన కల్పించుటకు గత 2 సంవత్సరాలుగా ఏటా వైట్‌థాన్ పేరిట పరుగు, కడప కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కంటి క్యాన్సర్ అత్యంత ఖరీదుతో దీర్ఘకాలం నిర్వర్తించాల్సిన చికిత్స అన్నారు. ఈ వ్యాధిని సకాలంలో గుర్తించి సరైన చికిత్స అందించాలని లేకపోతే ప్రాణాలకే ప్రమాదమన్నారు.ప్రపంచంలో వార్షికంగా పిల్లల కంటి క్యాన్సర్ కేసులలో 20-25 శాతం భారతదేశంలోనే ఉన్నాయన్నారు. కణితిని త్వరితంగా గుర్తించి,చికిత్స చేస్తే రెటినోబ్లాస్టోమాను నయం చేయవచ్చని తద్వారా ప్రాణాన్ని, కంటిని, బిడ్డ చూపును రక్షించవచ్చునని తెలిపారు.

## మృతులకు దీపా శ్రద్ధాంజలి

తంబళ్లపల్లె, మే 19, ప్రభాతవార్త: ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవీతో అసువులు బాసిన వారికి ఆదివారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసిబ్బంది అంతర్జాతీయ దీప శ్రద్ధాంజలి ఘటించారు. సాయంత్రం ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎయిడ్స్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు ఆదేశాలతో మెడికల్ ఆఫీసర్ డా.వెంకటరామయ్య ఆదేశాలతో మేరకు ఐసీటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్ ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులుగా ఉండి మృతి చెందిన వారికి దీపాస్మృతాంజలి కార్యక్రమం 1983లో ప్రారంభించారని ఈ కార్యక్రమం ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవీ బాధితులు, వైద్య సిబ్బంది, ప్రజలు కొవ్వొత్తులతో హెచ్ఐవీ మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎల్టీ బాలాజీ, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది కృషి సంస్థప్రతినిధులు ఓఆర్‌డబ్ల్యూఎస్ సావిత్రి, రేఖ, జాబీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# కారు-స్కూటరు ఢీ- మహిళ మృతి

రామాపురం, మే 19, ప్రభాతవార్త: కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం చిట్లూరు పంచాయతీ ఆదర్శ పాఠశాల సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు స్కూటరును ఢీకొని షేక్ మహబూబ్ జాన్(47) అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె కుమారుడు షేక్ మహ్మద్ అలీకి తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై వీఎల్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గువ్వల చెరువుకు చెందిన వీరు పెండ్లిపత్రికలు ఇచ్చేందుకు వెళ్తూ కారు ఢీకొనడంతో ప్రమాదానికి గురయ్యారన్నారు. మహిళ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించి అనంతరం బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## రెండు షాపుల్లో దొంగతనం - రూ.70వేలు చోరీ




రామాపురం, మే 19, ప్రభాతవార్త: మండల కేంద్రమైన రామాపురంలో మూడు రోడ్ల కూడలిలో శనివారం రాత్రి ఒరెండు షాపులకు తాళాలు పగలగొట్టి దాదాపు రూ.70వేలు చోరీకి గురైనట్లు ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు రామాపురం పీఎస్‌కు కూతవేటు దూరంలో లక్కిరెడ్డిపల్లె క్రాస్ రోడ్డులో ఉన్న ఆర్‌ఎంపీ డా.గంపా వెంకటరమణ మందుల షాపులో బాదుల్లా సంబంధించిన స్వీట్ బేకరీ దుకాణంలో తాళాలు పగలగొట్టి చోరీ చేశారని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## భక్తుల సౌకర్యార్థం తోడ్పాటు ఇవ్వండి



పెండ్లిమర్రి, మే 19, ప్రభాతవార్త: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పగడాలపల్లి గంగమ్మ దేవాలయం జిల్లాలోనే ప్రసిద్ధి పొందడం విశేషం. అలాంటి దేవాలయానికి భక్తులు తమకు తోచిన విధంగా సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని చెర్లోపల్లి సర్పంచ్ సంగటి పెద్ద గంగిరెడ్డి కోరారు. ముఖ్యంగా ఖాజీపేట మండలం, సుంకేసుల గ్రామం శంకరయ్య కొట్టాలకు చెందిన మండి నాగిరెడ్డి తమ తల్లి పుల్లమ్మ జ్ఞాపకర్థాం గంగమ్మ తల్లి దేవస్థానం పరిధిలో ఓ మండపాన్ని దాదాపు రూ.6లక్షల వ్యయంతో కట్టించటం ఎంతో కీర్తించదగ్గ విషయమని తెలిపారు. ఈ విధంగా పలువురు భక్తుల సౌకర్యార్థం వసతులు కల్పించాలని కోరారు. ఇక మంటప నిర్మాణ దాత మండినాగిరెడ్డి మాట్లాడుతూ తన తల్లి జ్ఞాపకార్థం ఈ మంటపాన్ని నిర్మించడం జరిగిందని ప్రతి మనిషి తన సంపాదనలో దైవకార్యానికి కొద్ది భాగం వినియోగించడం సంతృప్తికరమైన విషయమని భక్తుల కోర్కెలు తీర్చే పగడాలపల్లి గంగమ్మ తల్లికి ఇక్కడ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలరని కోరుతూ మండపాన్ని తన తండ్రితో ప్రారంభించారు. చెర్లోపల్లె సర్పంచ్ ఎస్పీజీఆర్ చీమలపెంట సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, పుష్పగిరి క్షేత్రం గిరి ప్రదక్షిణ అధ్యక్షుడు ఆవుల బసిరెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## బాటిళ్లలో పెట్రోలు, డీజిల్ పోయద్దు

### : అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మే 19, ప్రభాతవార్త: పెట్రోలు బంకు నిర్వాహకులు బాటిళ్లలో పెట్రోలు, డీజిల్ పోయవద్దని పెట్రోలు బంకు నిర్వాహకులను ఈసీ ఆదేశించినట్లు రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సైలు భక్తవత్సలం లోకేష్ తెలిపారు. రాయచోటి ప్రాంతాల్లో పీఎస్‌లో ఆదివారంవారు మాట్లాడుతూ రాయచోటి ప్రాంతంలో ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు వాహనాల్లో మాత్రమే ఇంధనం నింపాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తేఆయిల్ బంకుల లైసెన్సులురద్దు చేస్తామని ఈసీ హెచ్చరించిందన్నారు. ఈ మేరకు అన్ని బంకుల యజమానులకు నోటీసలు పంపించడంజరిగిందన్నారు. పెట్రోలు బంకుల యజమానులుతప్పకుండా పాటించాలని వారు తెలిపారు.

## కమ్యూనిస్టులకు కామ్రేడ్ పుచ్చలపల్లి

## సుందరయ్య ఆదర్శ ప్రాయుడు

### - గిరిజన సమాఖ్య రాష్ట్రష ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్

రాయచోటి గ్రామీణ, మే 19, ప్రభాతవార్త: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్ ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి లంబాడా పోరాట సమితి జాతీయ నాయకులు శంకర్ నాయక్‌లు కలిసి రోగులకు బెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టులకు ఆదర్శ ప్రాయుడని స్వాతంత్ర్య సమరయోధుడని దక్షిణ భారతదేశంలోనే కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అనిఆయన సేవలను కొనియాడారు. అనంతరం కమ్యూనిస్టులకు యువతకు పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శమని తెలిపారు.

## ఎలక్ట్రీషియన్ కుటుంబానికి రూ.29వేలు ఆర్థిక సాయం



రాయచోటి గ్రామీణ, మే 19, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు మృతి చెందిన స్థానిక ప్రముఖ ఎలక్ట్రీషియన్ వెంకట్ రమణ నిరుపేద కుటుంబానికి రాయచోటి ప్రైవేటు ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ నాయకులు అన్నమయ్య జిల్లా ప్రైవేటు ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి షాజహాన్ ఆదివారం ఇంటి వద్దకు వెళ్లి అతని కుటుంబాన్ని పరామర్శించి రూ.29వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఇన్‌ఛార్జి బాబు, భాస్కర్, ఉప కోశాధికారి శ్రీనివాసులురెడ్డి, రహంతుల్లా, సయ్యద్ బాషా, ఓబులేసు, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన చక్ర హోమం

కడప వైద్యవిభాగం, మే 19, ప్రభాతవార్త:
ఆదివారం ఉదయం కడప నగరంలోని మున్సిపల్ మైదానం వద్ద గల శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో ఘనంగాజరిగింది. ఆలయ అధ్యక్షులు మర్రిపల్లె ధనుంజయ ఆచారి కార్యవర్గ సభ్యులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ హోమంలో పాల్గొనడం వల్ల కలిగే విశేషమైన ఫలితాల గురించి పూజారి, ఆలయ అధ్యక్షులు తెలిపారు. హోమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

## ఈ నెల 25, 26వ తేదీల్లో

## దొనకొండ గంగాభవానీ అమ్మవారి జాతర



గాలివీడు, మే 19(ప్రభాతవార్త):
ఈ నెల 25, 26వ తేదీల్లో శ్రీ దొనకొండ గంగాభవానీ అమ్మవారి జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని అరవీడు గ్రామం కసిరెడ్డిగారిపల్లె, రెడ్డివారిపల్లె సరిహద్దులో పవిత్ర కుషావతీ నదీతీరాన వెలసిన శ్రీదొనకొండ గంగాభవానీ అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అందులో భాగంగా 25వ తేదీ శనివారం సాయంకాలం కూర్మయ్యగారిపల్లె నుండి వీరతాళ్ల పెట్టెలతో పూజారులు, భక్తులు ఆలయం వద్దకు చేరుకుంటారు. సిద్దలకూడు నైవేద్యంతో నిండు తిరుణాలగా మారుతుంది. రాత్రికి చెంచునాటకం, చక్కభజనలు, విద్యుత్ కాంతులతో అలంకరించిన చాందినీబండ్లు, బాణసంచాతో అంగరంగ వైభవంగా జరపబడును. 26వ తేదీ ఉదయం అమ్మవారి రథోత్సం, బోనాల రూపంలో మహిళలు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## కారు ఢీ కొని వ్యక్తికి తీవ్రగాయాలు



పీలేరు, మే 19 ప్రభాతవార్తః
నియోజకవర్గంలోని కలకడలో కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన సంఘటన చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి కలకడ హెచ్‌పి పెట్రోలు బంకు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు మండంలోని గంగిరెడ్డిగారిపల్లె హరిజనవాడకు చెందిన మండెం చలపతి తన ద్విచక్ర వాహనంలో
కలకడకు తన భార్య జయమ్మకు మందులు కొనుగోలుకు వచ్చాడు. పెట్రోలు బంకు వద్ద ఆపి ఉన్న ద్విచక్రవాహనాన్ని రాయచోటి నుంచి పీలేరు వైపు వెళ్తున్న కారు ఏపీ03 బీసీ 9341
నెంబరుగల వాహనం ఢీకొట్టింది. ఈసంఘటనలో చలపతికి కాలు, చేయి విరిగి గాయాలు కావడంతో 108లో పీలేరు ప్రభుత్వాసుపత్రికి ఆపై మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. ఈసంఘటనలో స్వల్పంగా గాయపడిన చలపతి కోడలు నిఖిల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకష్ణారెడ్డి తెలిపారు.

## అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ స్మారక దినం

## డాక్టర్ చంద్రశేఖర్

పీలేరు, మే 19 ప్రభాతవార్తః హెచ్ఐవి, ఎయిడ్స్‌తో చనిపోయిన వారిని, వ్యాధితో జీవిస్తున్న వారి పట్ల ప్రేమ సంఘీభావం తెలియజేసే సామాజిక బాధ్యత మనందరిపై ఉందని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రతి సంవత్సరం పీలేరులో మే మూడవ ఆదివారం నిర్వహించుకునే అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ స్మారక దినం కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వలన కలిగే శారీరక, సామాజిక ఆర్థిక నష్టాలపై
అవగాహన కలిగి వ్యాధి వచ్చిన తరువాత బాధపడేకంటే ఎయిడ్స్ బారిన పడకుండా జీవిద్దామని సూచించారు. క్యాండీల్స్ లైట్ డే అనేది హెచ్ఐవితో జీవిస్తున్న వారికి ఒక ఆశ కిరణంగా పనిచేయడానికి ఉద్దేశించబడిందని వీరు వివక్షను ఎదుర్కొని శక్తి వంతులుగా గౌరప్రదమైన జీవితం సమాజంలో గడపటానికి ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చేయి చేయి కలిపి సామాజిక బాధ్యతతో
నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ఎయిడ్స్ రహిత సమాజంగా మరెందుకు బాగా ఉపకరిస్తుందని ఎయిడ్స్‌తో చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారికి సంఘీభావం తెలుపుతూ
వారి కుటుంబ సభ్యులు పడే బాధను నయం చేయాలని ఆసిస్తూ పీలేరు పురవీధులలో ఎయిడ్స్ క్యాండీల్ లైట్ సైలెంట్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొండయ్య, జయలక్ష్మీ, సుమలత, హసీనా, తులసి, ఎఎన్ఎమ్‌లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్య కార్డియాక్ సెంటర్‌లో 38వ ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్, మే 19, ప్రభాతవార్త: ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజలకోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాధ్ రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నాడు 38వ ఉచిత వైద్య శిబిరంనిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాధ్ రెడ్డి 46మంది రోగులకు ఉచితంగా పరీక్షించి వీరిలో 21మందికి ఉచితంగా ఇసిజి మరియు 10మందికి ఉచితంగాగుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు అందించారు. డాక్టర్ హరిత 32మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## అగస్త్యేశ్వర ఆలయంలో రావణబ్రహ్మ వాహణంపై స్వామి ఊరేగింపు



ప్రొద్దుటూరు అర్బన్, మే 19, ప్రభాతవార్త:
శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్ధానంలో నిర్వహిస్తున్న వార్శిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆరవ రోజు తెల్లవారుజామున నుండి స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అమ్మవారికి కుంకుమార్చనలు, ఉదయం మండప స్ధిత దేవతలకు పూజలు, దీక్షా నిత్యోపాసన హోమములు, నిత్య
బలిహరణ గ్రామోత్స వం, సాయంత్రం మండప స్ధితి దేవతలకు పూజలు, దీక్షా నిత్యోపాసన హోమములు, నిత్య బలిహరణ శ్రీ గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వర స్వామివారికి రామణ బ్రహ్మ వాహణంపై ప్రొద్దుటూరు తిరు వీధులలో ఊరేగింపు, సాంస్కృతిక పరంగా స్ధానిక ప్రొద్దుటూరు శ్రీ రామ్‌నగర్ వాస్తవ్యులు శ్రీ పట్టాభిరామ బృందంవారిచే కోలాట కార్యక్రమాలు చాలా ఘనంగా ఆలయ ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీ, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పాఠశాల గురువు, విధ్యార్ధులు నిర్వహించారు.

## జనవిజ్ఞాన వేదిక, ఐలు ఆధ్వర్యంలో లాసెట్ పట్ల అవగాహణ



ప్రొద్దుటూరు అర్బన్, మే 19, ప్రభాతవార్త: జనవిజ్ఞాణ వేదిక, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులోని నందిని క్లాత్ మార్కెట్‌లో గలజనవిజ్ఞాణ వేదిక కార్యాలయంలో ఆదివారం లా సెట్ అభ్యర్ధులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా జనవిజ్ఞాణ వేదిక కార్యాలయంలో ఆదివారంలా సెట్ అభ్యర్ధులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా జనవిజ్ఞాణ వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ విధ్యార్ధులు, పౌర సమాజంసామాజికంగా ఆలోచించేలా జనవిజ్ఞాణ వేదిక పలు రకాల అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని విధ్యార్ధులు ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు.హాజరైన అభ్యర్ధులకు లాసెట్ పరీక్ష పట్ల అవగాహణ కల్పించారు. కరెంట్ అఫైర్స్ సబ్జెక్టును సివిల్ సర్వీస్ ఫ్యాకల్టీ రవి శంకర్, రీజనింగ్ సబ్జెక్టను పివిఆర్ ఇన్స్టిట్యూట్ చైర్మెన్ రమణ, స్టడీ ఆఫ్ లా సబ్జెక్టను ఆయిలు న్యాయ విధ్యార్ధుల రాష్ట్ర కన్వీనర్ కిరణ్, హరిత బోధించారు. లా సెట్ పరీక్షలో మంచి మార్కులు సాధించాలని, మెరుగైనప్రిపరేషన్‌కు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాణ వేదిక పూర్వ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీరాములు, జెవివి పాట్రన్స్ మురళీ గుప్త,ప్రొద్దుటూరు ప్రధానకార్యదర్శి సునీత, జెవివి ఆరోగ్య విభాగం కన్వీనర్ డాక్టర్ విజయనాగేంద్ర, కోఆర్డినేటర్స్ అక్షయ, హాసిని, తేజ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

**హెచ్ఐవి ఎయిడ్స్ తో చనిపోయిన వారికి గుర్తుకు చేసుకుంటూ వారి పట్ల ప్రేమ మరియు సంఘీభావం తెలియజేద్దాం వారి కుటుంబ సభ్యులకు బాధను నయం చేద్దాం**

డాక్టర్ శ్రీనివాసులు పట్టణ ఆరోగ్య కేంద్రం సురేంద్రనగర్.

ఈరోజు అనగా 19 /5/ 2024వ తేదీన అంతర్జాతీయ ఎయిడ్స్ క్రోత్తుల స్మారక దినము



పురస్కరించుకొని ఈరోజు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రము డాక్టర్ శ్రీనివాసులు మెడికల్ ఆఫీసర్ సురేంద్ర నగర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కొవ్వొత్తుల స్మారక దినం ర్యాలీ జరపడమైనది, ఈ కార్యక్రమంలోడాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మనము హెచ్ఐవి ఎయిడ్స్ తో చనిపోయిన వారికి గుర్తు చేసుకుంటూ వారి పట్ల ప్రేమ మరియు సంఘీభావం తెలియజేద్దాం వారి కుటుంబ సభ్యులకు బాధను నయం చేద్దాం పేర్కొన్నమైనది ఈ కార్యక్రమము జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు నిశ్శబ్ద కొవ్వొత్తుల ర్యాలీ జరపడమైనది , ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి. మురళి కృష్ణ అట్లూరు,హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, హెల్త్ హెల్త్ సూపెర్వైసోర్ వి. శివరామిరెడ్డి ఐ. సి.టి.ఎస్ కౌన్సిలర్ శ్రీనివాసులు, స్వచ్ఛంద ఆరోగ్య కార్యకర్తలు ఏ. ఎన్. యం లు,ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

## ఉరుములు మెరుపులతో దద్దరిల్లిన రైల్వేకోడూరు.

రైల్వే కోడూరు మే 19 తర్వాత వార్త....
రైల్వే కోడూరు పట్టణంలో ఆదివారం సాయంత్రం ఉన్నట్టుండి భారీ ఉరుములతో కూడిన వర్షం పడడంతో జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా దాదాపు గంటపాటు ఉరుములు, మెరుపులు కూడిన వర్షం రావడంతో రోడ్డుపైకి ఎవరు రాకుండా నిలిచిపోయారు. ఉరుములతో ప్రజలు ఉక్కిరిబిక్కిరిగా అయ్యారు. కాగా ఇటీవల రెండు నెలలుగా ఎండకు తట్టుకోలేక పోయిన ప్రజలు ఈ వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా ఉన్నట్టుండి గాలి వర్షం రావడంతో మామిడి రైతులు అరకు తోట రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ముందుగానే అరాకొర కాసిన మామిడికాయలు ఈ గాలి వానతో అసలు లేకుండా పోయాయని రైతులు వాపోతున్నారు.

## ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం.....

### ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న ప్రజలకు సాయం చేసిన వారిని గుర్తిద్దాం......

.... జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ శైలజ

రాయచోటి మే 19:
లేని సమాజాన్ని నిర్మిద్దామని ఎయిడ్స్ వ్యాధితో జీవిస్తున్న ప్రజలకు సాయం చేసిన వారిని గుర్తిద్దామని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ శైలజ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం రాయచోటి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డైట్ కళాశాల వరకు "ప్రేమ మరియు సంఘీభావం తో మనందరం గుర్తుంచుకుందాం, మనందరం నయం చేసుకుందాం" అనే థీమ్ తో దీపపు వెలుగుల్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రతి సంవత్సరము మే నెల మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధితో ఎంతోమంది ప్రాణాలు మరియు జీవితాలను కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం కోసం, హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారి సేవలను గుర్తించడం కోసం మరియు సమాజంలో హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధి వల్ల వచ్చే కలిగే సామాజిక మరియు ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెచ్ఐవి లేదా ఎయిడ్స్ వ్యాధి తో ఏ ఆర్ టి కేంద్రం నందు గత 20 సంవత్సరాలలో సుమారుగా 1లక్ష 40వేల మంది మరణించడం జరిగిందని, ప్రస్తుతం సుమారు 2 లక్షల 22 వేల 300 మంది మందులు వాడుతూ సంపూర్ణ ఆరోగ్యం గా జీవిస్తున్నారన్నారు. వీరికి అన్ని రకాల వైద్య చికిత్స, మరియు ఉచిత ఔషధాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా కల్పించడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో యూ పి హెచ్ సి వైద్యాధికారులు, క్షయ వ్యాధి నివారణ విభాగపు సూపెర్వాజర్ లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## జగన్ సంక్షేమాలే వైసీపీనిగెలిపిస్తాయి .సంక్షేమానికి పెద్దపీట వేసిన ఓటర్లు: వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.



రైల్వే కోడూరు మే 19 ప్రభాతవార్త...
రాష్ట్రంలో అభివృద్ధి వైపే ఓటర్లు ఓటు వేశారని రైల్వే కోడూరు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఆదివారం రైల్వే కోడూరు మండలంలోని కేసి అగ్రహారం లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వైపే ఓటర్లు మహిళలు ముగ్గు చూపారని ఆయన అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి ఎన్ని పన్నాగాలు వేసిన ఓటర్ల వద్ద పనిచేయలేదని ఆయన అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో అభివృద్ధిని సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని నడిపారని అన్నారు. ప్రజలు కూడా ముఖ్యంగా అత్యధికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైపే మక్కువ చూపారని ఆయన అన్నారు. రైల్వే కోడూరు మండలంలో ఎన్నో కుయుక్తులు కుట్రలు పన్ని వైసీపీపై దృక్పచారం చేశారని అవి ఎట్టకేలకు ఫలించలేదని అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రజా ఆశీస్సులతో విజయాన్ని సాధిస్తారని అన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. ఫలితాలు నాలుగు తర్వాత ప్రజా అభిప్రాయ సేకరణ తెలుస్తుందని రామిరెడ్డి ధ్వజరెడ్డి అన్నారు.

## టిప్పర్ ఢీకొని ముగ్గురికి విషమం 150మైళ్ళ వద్ద రోడ్డు ప్రమాదం

మదనపల్లెక్రైం, మే 19 ప్రభాతవార్త :
మదనపల్లె రూరల్ మండలం 150మైలు వద్ద రోడ్డు ప్రమాదం ఆదివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. పుంగనూరు రోడ్డు 150మైలు వద్ద టిప్పర్ బైక్‌ను ఢీకొని ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని స్ధానికులు ఆటోలో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డవారిలో బురకాయలకోటకు చెందిన సాహెబ్‌పీర్(40) బైరెడ్డిపల్లెలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్నారు. కలికిరికి చెందిన హాఫీజుల్లా అలియాస్ బుజ్జి(40), మదనపల్లెలోని ఏస్టేట్‌కు చెందిన మెకానిక్ రాజశేఖర్(58)గా పోలీసులు గుర్తించారు. వీరందరిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అవ్యవసర విభాగం డాక్టర్లు వీరికి చికిత్సలు అందించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎయిడ్స్‌వ్యాధి మృతులకు ఆత్మశాంతికోసం కొవ్వొత్తుల ప్రదర్శన



మదనపల్లెక్రైం, మే 19 ప్రభాతవార్త :
పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆర్ఆర్ఎస్, పిహెచ్‌సి, సిబ్బంది కలసి ఆదివారం ఎయిడ్స్ వ్యాధి మృతులకు ఆత్మశాంతికోసం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఏడాది మే నెలలో మూడవ ఆదివారం ఈ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆసుపత్రి నుండి బస్టాండు వరకు ఈ ప్రదర్శన నిర్వహించి బస్టాండు నందు మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ బారినపడి చనిపోయిన వారి ఆత్మశాంతి కోసం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆర్ఆర్ఎస్, సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎం ఆధ్వర్యంలో ఘణంగా సుందరయ్య వర్ధంతి



ప్రొద్దుటూరు అర్బన్, మే 19, ప్రభాతవార్త: ఆదివారం మమత నర్సింగ్ హోమ్‌లో సుందరయ్య గారి వర్ధంది సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సీపీఎంకార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ సుందరయ్య గారు పేదల కోసం, దళితుల కోసం, సమసమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని ఒక భూస్వామ్య కుటుంబంలో జన్మించి ఆయన మావదాస్థిని పేదలకు ఖర్చు చేయడం అటువంటి వ్యక్తులు ఈరోజు దీపం పెట్టి వెతికిన దొరకరన్నారు. ఆయన పార్లమెంట్‌కుఎంపికై సమావేశాలకు సైకిల్‌పై వెల్లే వారని ఈ రోజు వార్డు మెంబర్లు కూడ లగ్జరీ కారులు వినియోగిస్తూ ప్రజల సొమ్ము దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో
ఎక్కడ ప్రాజెక్టులు నిర్మించాలి అని ప్రభుత్వానికి నివేదిక అందజేసిన వ్యక్తి సుందరయ్య సుందరరామిరెడ్డిగా ఉన్న పేరును తోక తొలగించేసి సుందరయ్యగా పిలిపించుకునే వారు.కార్యకర్తల కోసం తరచూ శ్రద్ధ పెట్టే వారన్నారు. ఈరోజు కూడ నెల్లూరులో ప్రజా వైద్యశాల ఆయన కుటుంబం నడుపుతూ ఉందని పిల్లలు పుడితే వారి కోసం ఆస్తులు సంపాదించాలనిఅదే పిల్లలు లేకపోతే పార్టీ కోసం, పేదల కోసం సేవ చేయవచ్చు అని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఆయన చేయించుకోవడం గొప్ప విశయం అన్నారు. అటువంటివ్యక్తులు ఈ సమాజానికి రాబోయే రోజుల్లో ఎంతో అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహారెడ్డి, లాయర్ ఈశ్వర్ రెడ్డి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం,పట్టణ కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, అధ్యక్షులు సర్వేశ్వరి, లక్ష్మీదేవి, బాబు, చెన్నారెడ్డి, ఝాన్సీ, మల్లీ, విశ్వనాథ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక రాజకీయాల్లో విలువలు పాటించే వారు చాలా తక్కువ.



రాజంపేట అర్బన్, మే19 ప్రభాతవార్త
సుందరయ్య వంటి వారు రాజకీయాల్లో అరుదుగా ఉంటారని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి సి.రవికుమార్‌అన్నారు. రాజంపేట పట్టణంలో ఆదివారం ఐసీడీఎస్ ఆఫీసు ఆవరణంలో సిఐటియు ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సి రవికుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడని,కులవ్యవస్థను నిరసించిన ఆయన అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి అన్నారు.తన పేరులోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్న నేత అని పేర్కొన్నారు.సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్" అని పిలిచేవారని, ఆయన నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపారని,స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో %జ×ఖ% అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, ప్రాజెక్ట్ నాయకులు ఈశ్వరమ్మ, అమరావతి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, ప్రసాద్ ,రమణ, సురేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి భువనగిరిపల్లి కొండపై లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు 24న స్వామి వారి కళ్యాణం




రాజంపేట అర్బన్, మే19 ప్రభాతవార్త
జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన రాజంపేట మండలం భువనగిరి పల్లె కొండపై వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు రేపటినుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తోంది. మోత్సావాలు ప్రారంభమయ్యే 21న ద్వజారోహణం బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.22న జయంతి ఉత్సవాలు నిర్వహిస్తారు. స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 23న ఉదయం అభిషేకం, అర్చన కార్యక్రమాలు ఉంటాయి. లక్ష్మి నరసింహస్వామి రాత్రి పుర పురవీధుల్లో పై గరుడ వాహనం పై విహరిస్తారు. 24న స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. కళ్యాణ

# మధుర ఫలం...విష తుల్యం..!

**- మార్కెట్‌కు భారీగా చేరుతున్న మామిడి దిగుమతి**
**-పండ్లుగా మాగించేందుకు రసాయనాలు వాడుతున్న వైనం**
**- రహస్య గోదాముల్లో గుట్టుచప్పుడు కాకుండా నిల్వలు**
**-చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**

మదనపల్లె, మే 19 ప్రభాతవార్త :
పండ్లలో రాజు మామిడి అయినా...మారె ్కట్‌లో మామిడి పండ్లు పసుపు రంగులో నిగనిగలాడుతుంటాయి. తొందరపడి కొనుగోలు చేయేద్దు, అవి కార్బోట్ రసాయనాలతో పండించినవా, లేక సహజసిద్దంగా పండినవా పరిశీలించిన తరువాత కొనుగోలు చేయాలి. ఆరోగ్ యకరమైన పండ్లను కొందరు వ్యాపారులు లాభాపేక్షతో విషతుల్యం చేస్తున్నారు. రసాయనాలు కార్బేట్ వంటివి ఉపయోగించి కృత్రిమంగా పండన్లు మగ్గిస్తున్నారు. ఇవి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని వైద్యులు, శాస్త్రవేత్తలు హెచ్చరించడంతో ప్రభుత్వ ఈ విధానాన్ని నషేదించింది. వ్యాపారులు రసాయనాలతో పండ్లను మగ్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అయినా వారిలో మార్పు కనిపించడం లేదు. మదనపల్లె పట్టణంలో బెంగుళూరు బస్టాండు, ఎంఎస్ఆర్ సర్కిల్, చిత్తూరు బస్టాండు, ఆర్టీసి బస్టాండు, ఎస్టేట్ వంటి ప్రాంతాల్లోని కొందరు వ్యాపారులు నిషేదిత రసాయనాలతో పండ్లను మగ్గిస్తున్నారు. మామిడి పండ్లనే కాకుడా అరటి, దానిమ్మ, బొప్పాయి వంటి పండ్లను సహజసిద్దంగా మగ్గిస్తేనే రుచితో పాటు, శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు అందిస్తాయి. కృతిమంగా మగ్గిస్తే వాటితోపాటు అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉంది. వేసవిలో పండ్ల మార్కెట్‌కు టన్నుల కొద్దీ మామిడి దిగుమతి ఉంటుంది. సీజన్ కేవలం రెండు లేక మూడు నెలలు మాత్రం ఉండడంతో వాటిని సహజ పద్దితిలో మగ్గించడానికి సమయం పడుతుందని వ్యాపారులు కార్బేట్ ఫౌడర్‌ను వినియోగిస్తున్నారు. పక్వానికి రాని పండ్ల మద్య రాత్రి సమయాల్లో రసాయనాలు ఉంచడం వల్ల అవి తెల్లవారే సరికి మగ్గిపోతాయి. అటువంటి పండ్లు తినడం వల్ల అనారోగ్య పాలవుతారని డాక్టర్లు తెలుపుతున్నారు. రసాయనాల వినియోగంపై ఫుడ్‌సేఫ్టీ, ఉద్యానవన, మార్కెటింగ్‌శాఖ అధికారులు నిఘా పెట్టినా చాలామంది వ్యాపారులు పట్టణ శివారు ప్రాంతాల్లో అద్దెరూములు తీసుకొని తమ కార్యకలాపాలను యదేచ్ఛగా కొనసాగిస్తుండడం జరుగుతోంది. పట్టణంలో ముఖ్యంగా బెంగుళూరు బస్టాండు, నీరుగట్టువారిపల్లె వద్ద పలు మండీల్లో, సంతగేటులో అరటి, మామిడి మండీలు కలవు. చిత్తూరు బస్టాండులోని శేషమహాల్ ఏరియాలో పలు మండీలు కలవు.



ఇక పెంచుపాడు రోడ్డులోని మండీలు అధికంగా ఉన్నాయి. కొందరు వ్యాపారులు మార్కెట్‌లలో కాకుండా శివారు ప్రాంతాల్లో గోదాముల్లోకి తమ కార్యకలాపాలను మార్చేశారు. పండ్లను గోదాములకేకాకుండా వారి సీక్రేట్‌గా ఉంచిన గోదాముల్లోకి నేరుగా లారీ లోడులను దింపుతున్నారు. మామిడి, సపోట, అరటి, దానిమ్మ, పండ్లను పక్వానికి రాకముందే మగ్గించకుండా వాటిని మూడు రోజులు పాటు నిల్వ చేయాల్సి ఉంటుంది. అందులోకి ఇథిలీగ్యాస్ వదలాలి దీనివల్ల పండ్లు సహజసిద్దంగా మగ్గుతాయని అధికారులు చెబుతున్నారు. ఇలా సహజసిద్దంగా మామిడి, అరటిపండ్లను మగ్గించాలంటే సమయాభావం లేనందున ఇలాంటి రసాయనక మందులను వాడుతున్నట్లు కొందరు వ్యాపారులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఆరోగ్యంను కాపాడుకోవాలి. అందుకే మామిడి, సపోట, అరటి, దానిమ్మ, జామ వంటి ఫ్రూట్స్‌ను సహజసిద్దంగా ఉన్నవాటినే తినాలి.



## దండకారణ్యంలో జరుగుతున్న మారణ హోమాన్ని ఖండించండి

## అపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

ప్రొద్దుటూరు, మే 19, ప్రభాతవార్త:
దండ కారణ్యంలో జరుగుతున్న మారణ హోమాన్ని ప్రజాస్వామిక వాదులు, పార్టీలు ఖండించాలని ఆదివాసి సమాజాన్ని కాపాడాలనివిప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి కోరారు. ఆదివారం స్థానిక ఎన్జీఓ హోంలో దండకారణ్యంలో జరుగుతున్న కగార్ ఆపరేషన్ల నిలిపివేయాలని ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలోని అడవుల్లో నిక్షిప్తమైన ఖనిజ సంపదను కార్పొరేట్‌సంస్థలకు అప్పనంగా కట్టబెట్టడానికి హిందూ ఫాసిస్టు పెట్టుబడిదారుల అనుకూల ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే అడవుల్లో ఉన్న ఆదివాసులను తరిమివేయడానికి చేపట్టిన ఆపరేషన్ కగార అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లలో 115మందిని గిరిజనులు చంపడంజరిగిందని అన్నారు. అందులో మావోయిస్టులు ఎందరో అమాయకపు గిరిజనులు ఎందో తెలియదన్నారు. చివరకు పసిపిల్లలను, వృద్ధులను కూడ చంపివేస్తున్నారని ఆందోళనవ్యక్తం చేశారు. ఆదివాసులు రక్షించవలసిన ఈ ప్రభుత్వమే డ్రోన్లు మరియు హెలికాప్టర్ల ద్వారా కాల్పులు జరుపుతూ అడవుల్లో యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నదన్నారు.ఆదివాసి సమాజం బయోత్పతానికి గురై తమ జీవితం దుర్భరంగా తయారైందని ఆవేదన చెందుతున్నారు. భారత ప్రజల మీద నేరుగా సైన్యం కాల్పులు జరపడం దుర్మార్గమన్నారు. పాలస్తీన మీద ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాగాతానికి ఏ మాత్రం తీసిపోని విధంగా దండకారణంలో భారత సైనిక బలగాలు దుర్మార్గంగా విరుచుకుపడుతున్నాయన్నారు. దేశ సంపదను పర్యావరణాన్ని సంస్కృతిని తమ ప్రాణాలను పణంగా పెట్టి కాపాడుతున్న ఆదివాసుల



పోరాటానికి భారత పౌర సమాజం మొత్తం అండగా నిలబడాలి అన్నారు.దండకారణ్యంలో జరుగుతున్న హింసా కాండను నిలిపివేసేలా భారత ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా ప్రజాస్వామిక ఉద్యమం నిర్మాణం కావాలన్నారు. ఈ హింసకాండను ఖండిస్తూభారత రాష్ట్రపతికి లేఖలు రాయాలన్నారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు, పీకేఎస్ నాయకుడు శ్రీను, కాంగ్రేస్ ఇంచార్జ్ నజీర్, సీపీఐ నాయకుడు సుబ్బరాయుడు, బిఎస్‌పి జయరాం, ఆర్‌విఎస్ సరిత, సిఎంఎస్ పద్మ, న్యాయవాది దాదా, జహంగీర్, మాలమహానాడు

## టపాసులు పట్టివేత



వీరపునాయునిపల్లె, మే 19, ప్రభాతవార్త ః మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలో ఆదివారం పోలీసులు భారీగా టపాసులు పట్టుకున్నారు. డిస్పోజల్ యాక్టు ప్రకారం సీజ్ చేసినట్లు వీరపునాయునిపల్లె ఎస్సై వెంకటరెడ్డి తెలిపారు. మద్దిరాల జనార్ధన్ గుప్తా అనే వ్యక్తి టపాసులు విక్రయిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా ఇలాంటివి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చెప్పారు.

## లారీ కార్మికుల సమస్య .
## పరిష్కారానికి కృషి చేస్తాంగుర్రప్ప, ఉమాదేవి



ముద్దనూరు, మే 19, ప్రభాతవార్త:
ముద్దనూరు టౌన్‌లోని తాడిపత్రి–కడప ప్రధ్లాన రహదారిలోని ఆయిల్ మిల్లులో ఆదివారం నాడు గురు ట్రాన్స్‌పోర్ట్ అధినేత, నాయిబ్రాహ్మణ సంఘం కడప జిల్లా అధ్యక్షులు గుర్రప్ప మరియు సతీమణి ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఉమాదేవి లారీ కార్మికులకు తోటి లారీ యజమానులకు విందు కార్యక్రమంఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ కింది స్థాయి నుండి అనేక సమస్యలను ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చామని, కింది స్థాయిలో ఎలాంటి సమస్యలుఉత్పన్నమవుతాయో నాకు తెలుసు అని అలా జరగకుండా ప్రతి కార్మికునికి అండగా ఉంటానన్నారు. వారికి మనోధైర్యాన్ని ఇచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఆర్ ట్రాన్స్‌పోర్ట్ అధినేత వరదారెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, రమణారెడ్డి, డాక్టర్ నవ్య జ్యోతి రెడ్డి, వైయస్సార్ మండలకన్వీనర్ శ్రీధర్ రెడ్డి, డిటి సుధీర్ యాదవ్, కోఆప్షన్ ఖదీర్ బాష, లారి యజమానులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ చుట్టు మురికినీరు-పట్టించుకోని పంచాయతీ

దువ్వూరు, మే 19, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరు పోలీస్ స్టేషన్ చుట్టూ మురికి నీరు చేరడంతో స్థానిక పోలీస్ సిబ్బంది, అక్కడ సమస్యలు విన్నవించుకునేందుకువచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెలితే దువ్వూరు గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురికి నీరంతా స్టేషన్‌కు మూడు వైపులా చేరి దుర్గంధం, వాసన వెదజల్లుతుంది. మురికి నీరు వెల్లేందుకు సరైన కాలువ లేకపోవడంతో స్టేషన్ వెనుక భాగాన, ముందుబాఘాన, మరోవైపున అంతా మురికి నీరుచేరింది. దీంతో దోమల బెడద ఎక్కువైంది. పోలీస్‌స్టేషన్‌లో కూర్చుంటే మురికి వాసన వస్తుందని ఈ బాధ నుండి ఎప్పుడు విముక్తి కలుగుతుందో అని పోలీసులు అంటున్నారు.ఈ విశయాన్ని పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుపోయిన సరైన పనులు చేపట్టకపోవడంతో మురికి నీరంత స్టేషన్ చుట్టే నిలబడుతుంది. పోలీసులు 24గంటలు డ్యూటీలో ఉండటంతో అక్కడే ఉండవలసి వస్తోంది. ఈ వాసనను తట్టుకోలేక కొంతమంది సిబ్బందికి జ్వరాలు వచ్చే అవకాశాలు కూడ ఉన్నాయి. అలాగే దోమలబెడద ఎక్కువగా కావడంతో రాత్రి పూట డ్యూటీలు చేసే పోలీస్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు తక్షణం స్పందించి స్టేషన్ చుట్టూ చేరిఉన్న మురికినీరును తొలగించి భవిష్యత్తులో మురికి నీరంతా కాలువ గుండా వెల్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక మరపురానిది



పులివెందుల, మే 19, ప్రభాతవార్త ః పూర్వ విద్యార్థుల కలయిక మరపురానిదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పులివెందులలో సరస్వతి విద్యామందిరం ఉన్నత పాఠశాలలో ఆదివారం 1999–2000 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు సమావేశమయ్యారు. వివిధ హోదాల్లో, వివిధ ప్రాంతాల్లో ఉన్నత కొలువులు అధిష్టించిన వారంతా ఇక్కడ సమావేశమై ఉపాధ్యాయులను సత్కరించారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత స్మృతులను నెమరువేసుకున్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులతో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మిట్టా చంద్రశేఖర్, సుగుణాకర్, నరేష్, రాఘవ, వికాస్, భరత్, హరిత, లావణ్య, సంధ్య, తదితర పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల, మే 19, ప్రభాతవార్త ః పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌లో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లె కళాతరంగిణి సంస్థ రాజేష్ బాబు కళాబృందం చిన్నారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. జానపద, శాస్త్రీయ, సినీ గీతాలకు పిల్లలు నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు రాజేష్, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు అయిపోయాయి నీమందు నువ్వే తాగాలి

అట్లూరు,మే 19,ప్రభాతవార్త:
ఎన్నికలు అయిపోయాయి,నీ టి నువ్వే తాగాలి,నీ ఉప్మా నువ్వే తినాలి,నీ బిర్యాని నువ్వే కొనాలి,నీ మందు నువ్వే కొని తాగాలి,ఎలక్షన్ నెల రోజుల ముందు నుండి మల్లయ్య సుబ్బయ్య టీ తాగుదువు రా పనిగట్టుకుని పిలిచేవారు ఇచ్చేవారు.మండలంలో కొన్ని గ్రామంలో అయితే మందు బాటిల్లుతో పాటు వారానికి రెండు మార్లు కుటుంబానికి కేజీ చికెన్ కూడా పంపిణీ చేశారు.మందుకు తిండికి అలువాటు పడిన కొంతమంది కొన్ని గ్రామాల ప్రజలు ఎలక్షన్ అయిపోయిన తరువాత మందుకు అలవాటుపడి,సోమరులుగా,వ్యసనపరులుగా ఎదురుచూస్తున్నారు.ఏ పార్టీ నాయకులు వచ్చిన హోటల్లు నవ్వుతూ పలకరిస్తూ ఇరు పార్టీ నుండి డబ్బులు,చీరలు,మందు బాటిళ్లు,కొన్ని గ్రామాల్లో అయితే రెండు లక్షల నుండి 8 లక్షల వరకు మందు పోసారంటే విచిత్రమైనది కాదు.ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాం,కాబట్టి ఇప్పుడు మాట్లాడే మాటలు ఫలితాలను ప్రభావితం చేయవు.ఈ ప్రచారంలో ప్రధాన రెండు పార్టీలు కూడా రాష్ట్రానికి మేలు చేసే ప్రత్యేక హోదా గురించి కానీ,రాష్ట్రానికి హాని కలిగించే విశాఖ ప్రైవేటీకరణ గురించి కానీ ప్రస్తావించలేదు కానీ ప్రజల్లో కూడా వీటిమీద ఆసక్తి ఉన్నట్లు అగుపిచ్చలేదు.మరి మంచి పరిపాలన ఎలా వస్తుంది.దీర్ఘకాలిక ప్రయోజనాలు లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యం ఎక్కడ లోపం వుందో బాగా ఆలోచిస్తే అర్ధం అవుతుంది.ఒక్కటి మాత్రం నిజం మనం పల్లకీలు మోసేవాళ్ళమే ఎప్పటికీ ఇప్పటికను

# గంగమ్మతల్లికి ఘనంగా పూజలు

లక్కిరెడ్డిపల్లె,మే 19,ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు.జాతరను మురిపించే లా భక్తులు గంగమ్మ జాతరకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ఆదివారం రెండవ వారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి బోనాలు,పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి జాతరలో జనం పోటెత్తారు క్యూలైన్లు కిక్కిరిచాయి,జాతర ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.చిరువ్యాపారులు,బెల్లపుచెరుకులు,గంగమ్మ జాతరలో ఆనవాయితి గంగమ్మ జాతరలో భక్తులు ఇబ్బందులు–పడకుండా చలువపందిళ్లు త్రాగునీరు అన్ని ఏర్పాట్లు చేశారు.వచ్చిన భక్తులకు సెల్లు వంశీయులు యాదవులు గంగయ్య చంద్రశేఖర్ యాదవ్ల అర్చకులు ఒక చిన్న భక్తులకు అమ్మవారిని ప్రత్యేకంగా అభించి దర్శనభాగాన్ని కల్పించారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మారుతి ప్రసాద్ యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృష్యంపై కేసు నమోదు.



దువ్వూరు, మే 19, ప్రభాతవార్త: మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన కోట రామసుబ్బమ్మ 48సంవత్సరాలు అనే మహిళ కనపడకుండా పోవడంతో ఆదివారం కేసునమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. రామసుబ్బమ్మ తన అన్న ఇంటివద్ద నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తూఉండేది. శుక్రవారం మధ్యాహ్నంనుండి రామసుబ్బమ్మ కనపడకపోవడంతో బంధువుల దగ్గర అక్కడక్కడ వెతికారు. ఎక్కడ వెతికిన సమాచారం లేకపోవడంతో ఆదివారం రామసుబ్బమ్మ అన్న ఫిర్యాదుచేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వైఎస్సార్‌సీపీ విజయం తధ్యం..
## ఎన్డీయే కూటమి పథనం ఖాయం



వైఎస్సార్‌సీ ఎంపీ,ఎమ్మెల్యేలు విజయం తధ్యం

పీలేరు,మే 19 ప్రభాతవార్తః రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంతో పాటు రాజంపేట ఎంపీ సెగ్మెంట్‌లోగల ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో వైఎస్సార్‌సీపీదే ఘన విజయం. 2014, 2019 ఎన్నికల్లో రాజంపేట ఎంపీ గా విజయదుందుభి మోగించిన పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి ప్రస్తుతం

2024 ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా 2014, 2019 ఎన్నికల్లో పీలేరు ఎమ్మెల్యేగా విజయం సాధించిన చింతల రామచంద్రారెడ్డి 2024లో కూడా విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా పక్కా సాధిస్తారన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించిన పోలీసులకు కృతజ్ఞతలు
## మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, మే 19, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరులో మే 13న నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్ల పైపోలీసులు తీసుకున్న చర్యల కారణంగానే ఎన్నికలు సజావుగా జరిగాయని ఈ సంధర్భంగా పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోటబంగారు మునిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించే ఎన్నికల ఫలితాల లెక్కింపు పూర్తి అయ్యేవరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆయన పోలీసులను కోరారు. ఎన్నికల పోలింగ్ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఘర్శణల నేపధ్యంలో ప్రొద్దుటూరునియోజకవర్గంలో కూడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఉండేందుకు పోలీసులు అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలకు శనివారం కౌన్సిలింగ్ ఇస్తున్న నేపధ్యంలో పట్టణంలోని ప్రైవేటు కార్యక్రమానికి వెళుతున్న స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ చేరుకొని అన్ని ప్రధాన పార్టీల ప్రధాననాయకులను, ద్వితీయశ్రేణి నాయకులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తే బాగుంటుందని పోలీసులకు సూచించారన్నారు. కానీ దానిని వక్రీకరిస్తూ కొన్ని పత్రికలు(వార్త కాదు) వార్తలు రాయడం బాధాకరం అన్నారు. కేవలం ఎమ్మెల్యే రామచల్లు శివప్రసాద్ రెడ్డి శాంతి భద్రతలకు వివాదం కలుగకూడదన్న భావనతోనే పోలీసులకు సూచించారు అన్నారు.ఈ సమావేశంలో పిట్టా బాలాజి, షేక్ నూరి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను స్మరించుకోవడం చాలా ఆనందదాయకం



ముద్దనూరు, మే 19, ప్రభాతవార్త:
ముద్దనూరు మండలం రాజుల గురవాయపల్లె ఉన్నత పాఠశాలలో 2004వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విధ్యార్థులసమావేశం ఆదివారం నాడు జరిగింది. ఈ పూర్వ విధ్యార్థుల సమావేశంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు రవిశంకర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు రామ కృష్ణమ్మ, రామమునిరెడ్డి, రమణ, మాధవరెడ్డి, సోఫియా సాబ్రిన, వెంకట రవణమ్మ, సుబ్బారెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దాదాపు10వ తరగతి పూర్తి అయిన 20సంవత్సరాలు అయిన సంధర్భంగా పూర్వ విధ్యార్థుల సమావేశం జరగడం చాలా ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు, విధ్యార్థులు హర్శంవ్యక్తం చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## నీతి, నిజాయితీలకు నిలువుటద్దం సంజీవరెడ్డి



వేంపల్లె, మే 19, ప్రభాతవార్త ః నీతి, నిజాయితీలకు నిలువుటద్దం నీలం సంజీవరెడ్డి అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, రైతుబిడ్డ, భారత మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 111వ జయంతిని వేంపల్లెలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ సంజీవరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడిగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని నాలుగేళ్ల జైలు జీవితం గడిపారన్నారు. రెండు సార్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, లోక్‌సభ స్పీకరుగా, రాష్ట్రపతిగా ఉన్నత పదవులు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయని తెలిపారు. అలాగే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని వేంపల్లెలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

వేంపల్లె, మే 19, ప్రభాతవార్త ః వేంపల్లెలోని ఉర్దూ జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రవి తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంతో పాటు సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూ, తెలుగు తీసుకోవచ్చని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వైభవంగా పెద్దమ్మతల్లి జాతర



కొండాపురం, మే 19, ప్రభాతవార్త ః కొండాపురం మండలంలోని కె.సుగుమంచిపల్లెలో పెద్దమ్మతల్లి జాతరను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. వివిధ వేషధారణలు, డప్పుల మోతతో జాతర ఉత్సాహంగా సాగింది. చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## వైఎస్ భాస్కర్‌రెడ్డిని కలిసిన అభిమానులు

పులివెందుల, మే 19, ప్రభాతవార్త ః
పులివెందుల నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డిని హైదరాబాదులో పలువురు అభిమానులు ఆదివారం కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనను కలిసిన వారిలో కొమెర హరినాథ్, శివశంకర్, వేణుగోపాల్, అశోక్, కొమెర హరీష్, తదితరులు ఉన్నారు.

## మంగంపేట ముగ్గు రాయి ని
## ప్రపంచానికి పరిచయం చేసిన పారిశ్రామికవేత్త
## క్రీ"శే"శనివారపు శంకర్ రెడ్డి

ప్రభాతవార్త. కడప జిల్లా లో శనివారపు శంకర్ రెడ్డి
ముగ్గురాయి పరిశ్రమలను కడప, రైల్వే కోడూర్ లలో స్థాపించి అనేక మందికి ఉపాధి కల్పించారు ఆధ్యాత్మికంగా ఎన్నో ఆలయాలు నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించారు ముగ్గురాయిని ఇతర దేశాలకు ఎగుమతి చేశారు అనేక పేద మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించి ఎంతోమంది విద్యార్థులను ఉపాధి అవకాశాలు కల్పించిన విద్యాదాతగా పారిశ్రామికవేత్తగా ఎంతో మంది పేదవారికి శుభకార్యాలకు ఆర్థిక సాయం అందించారు తమ సంస్థలలో పనిచేసే ఉద్యోగులతో వారి కష్ట నష్టాలు తెలుసుకుంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు

